## బండపోతుగల్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



బండపోతుగల్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న యూత్ సభ్యులు

చిలిపిచెడ్, ఏప్రిల్ 7 : మండలంలోని బండపోతుగల్‌లో ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు అంబేద్కర్ యూత్ సభ్యుడు డప్పు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు ప్రవీణ్ కుమార్, జాతీయ ఉపాధ్యాక్షుడు పుర్ర ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని అన్నారు. విగ్రహ దాత బలవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్తారి, దేవయ్య, శ్రీను, పోచయ్య, రాములు, సత్తయ్య, రవి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

రామాయంపేట, ఏప్రిల్ 7 : అక్రమంగా గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను లారీలో తరలిస్తున్న విషయాన్ని గమనించిన పోలీసులు డి.ధర్మారం గ్రామ శివారులో పట్టుకున్న సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. రామాయంపేట పోలీసుల కథనం ప్రకారం.. వాహనాల తనిఖీలో భాగంగా రామాయంపేట మండలం డి. ధర్మారం గ్రామం చిట్టోజిపల్లి క్రాస్ రోడ్ వద్ద లారీని తనిఖీ చేయగా, అందులో ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. మెదక్ మండలం శివ్వాయపల్లి గ్రామం నుంచి అక్రమంగా రామాయంపేట మీదుగా చేగుంట మం డలం చిట్టోజిపల్లికి ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్ మలజంగం చంద్రలింగాన్ని అరెస్టు చేసి లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై.రంజిత్ తెలిపారు.

## ఘనంగా మల్లన్న ఆలయంలో బోనాలు



ఆలయంలో బోనాలు తీస్తున్న భక్తులు

మెదక్‌రూరల్ , ఏప్రిల్ 7 : మంబోజిపల్లిలోని కొయ్యగుట్ట మల్లన్న ఆలయంలో ఆదివారం పూజారి మల్లన్న అధ్వర్యంలోస్వామికి వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు చివరిరోజు మల్లన్న పట్నం వేసి ఒగ్గుకళాకారులుగేయాలతో స్వామి వారికి మహిళా భక్తులు బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. పరిసరా ప్రాంతాల నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పెద్దశంకరంపేటలో..**

పెద్దశంకరంపేట, ఏప్రిల్ 7 : పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి మహిళలు భక్తులు ఆదివారం రాత్రి వైభవంగా బోనాలను అమ్మవారికి సమర్పించారు. స్థానిక పట్టణ శివారులో నుంచి బోనాలను మహిళలు నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, ఎంపీటీసీ వీణా సుభాశ్ గౌడ్, నాయకులు గంగారెడ్డి, దశ్వంత్, అన్నారం సత్యనారాయణ, విఠల్, సాయాగౌడ్, సీతారామరావు, రవివర్మ, మల్లేశం, పున్నయ్య, తదితరులు ఉన్నారు.

**వెల్దుర్తిలో..**

వెల్దుర్తి, ఏప్రిల్ 7: గ్రామ గ్రామాన ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి తహసీల్దార్ తులసీరాం, వెల్దుర్తి, మాసాయిపేట ఏవోలు ఝాన్సీ, రాజశేఖర్ రైతులకు సూచించారు. ఆదివారం వెల్దుర్తి, మాసాయిపేట మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం సీఈవో సిద్ధయ్య, ఆర్ఐ ధన్‌సింగ్, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని కోరారు.

## కులమతాలకతీతంగా పండుగలను జరుపుకోవాలి

**ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి**



ఇఫ్తార్ విందులో దేవేందర్‌రెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న ముస్లింలు

రామాయంపేట, ఏప్రిల్ 7 : పవిత్ర రంజాన్ పండుగని కులమతాలకతీతంగా జరుపుకోవడం మం చిపరిణామమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామాయంపేట పట్టణంలోని ఇఫ్తార్ విందుకు హాజరై ముస్లింలకు స్వీట్లు తినిపించారు. ఇఫ్తార్ విందులో రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, కో- ఆప్షన్ మెంబర్ ఎస్‌కే.హైమద్, పాతూరి సిద్ధరాములు, గొల్ల రాములు, చింతల యాదగిరి, రాజు యాదవ్, ఘని, ముంతాజ్, జియా, గౌస్, అసాదొద్దీన్, వసి, ఇబ్రహీం, ఇమ్రాన్, ముబీన్, జియా, చింటు, సిద్ధు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత



నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

జగదేవ్‌పూర్ ఏప్రిల్ 7 : జగదేవ్‌పూర్ లో అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం నిల్వ ఉంచారని సమాచారం మేరకు ఆదివారం స్థానిక పోలీసుల సాయంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయగా, 17.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన వల్లాల వెంకటేశం, ఊడ లక్ష్మీనర్సయ్య, బుద్ధరాములు దుకాణాల్లో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచారన్నారు. వాటి పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర, 161 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630 / 9989554915.
NT-110

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం



కేసీఆర్ ప్రభుత్వంలో నీటికోసం ఏనాడు ఎదురు చూడలేదు మిషన్ భగీరథ నల్లాల ద్వారా పంపిణీ అంతరాయం లేకుండా జరిగేది. మూడు నెలలు గడవక ముందే కాంగ్రెస్ పాలనలో తాగునీటి సమస్యతో రేగోడ్ మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపో తున్నారు. వేసవిలో ట్యాంకర్‌తో నీరందిస్తే సరిపోతలేవన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భగీరథ నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ప్రజలు అంటున్నారు.

-రేగోడ్, ఏప్రిల్ 7

# జోరుగా ఉపాధి పనులు

- ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించడమే లక్ష్యం
- కొలతల ప్రకారం చెల్లింపులు
- జాబ్ కార్డులున్న వారంతా పనులకు అర్హులే
- 29 పంచాయతీల్లో నడుస్తున్న పనులు
- వడదెబ్బకు గురికాకుండా షెడ్‌నెట్లు



నిజాంపేటలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

రామాయంపేట, ఏప్రిల్ 7: రామాయంపేట ఉమ్మడి మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు జోరుగా నడుస్తున్నాయి. దామర చెర్వు, సుతారిపల్లి, తొనిగండ్ల, శివ్వాయపల్లె, నిజాంపేట, చల్మెడ, నందిగామ, బచ్చురాజుపల్లె తదితర గ్రామాల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో ట్యాంకు పనులు, చెరువుల పూడిక, నల్లమట్టి, చెరువు కట్టల వెడల్పు, ముళ్లపొదల తొలిగింపు తదితర పనులు చేపడుతున్నారు. ఒక్కో కుటుంబానికి వంద రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనులు చేయిస్తున్నారు. చెరువుల్లోని నల్లమట్టిని ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. చెరువు కట్ట పనులు చేపడుతున్నారు.

**జాబ్ కార్డులున్న వారందరికీ పనులు**

ఈజీఎస్ సిబ్బంది గ్రామంలోని జాబ్ కార్డులు ఉన్న వారందరితో పనులను చేయిస్తున్నారు. కూలీల ఆరోగ్యం కోసం అన్ని జాగ్రత్తలు వహిస్తున్నారు. కూలీలు పని చేసేచోట గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసి వారికి ఎండదెబ్బ తగలకుండా చర్యలు తీసుకుంటున్నారు. షెడ్ నెట్లలో కూలీలకు తాగునీటి వసతి, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుతున్నారు. ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే తమకు సమాచారం చేరవేయాలని అధికారులు కార్యదర్శులకు, ఈజీఎస్ టీఏలకు తెలుపుతున్నారు.

### జాబ్‌కార్డులు ఉన్నవారందరికీ ఉపాధి



గ్రామాల్లోని జాబ్‌కార్డులున్న వారందరికీ ఉపాధి పనులు ఇస్తున్నాం. గ్రామంలో ఏ ఒక్కరూ ఇంటి వద్ద ఉండకుండా పనులకు రోజూ వస్తున్నారు. కూలీలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలను టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా తీసుకుంటున్నాం. కూలీలు ఇబ్బందులు పడకుండా వారి కోసం ప్రత్యేకంగా కూలీ పనులు చేసే చోట షెడ్‌నెట్లు ఏర్పాటు చేశాం.

– శంకర్, ఏపీవో, రామాయంపేట

### రెండు మండలాల్లో ఉపాధి పనులు..



రామాయంపేట ఉమ్మడి మండల వ్యాప్తంగా 29 పంచాయతీల్లో ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వేలాది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. వారికి పనికి తగిన కూలిని ఇస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన ఒక్కో కూలీకి రూ.300 లను కొలతల ప్రకారం ఇస్తున్నాం. ఒక్కో రోజు 150 నుంచి 200 మంది వరకు గ్రామాల్లో ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు.

– షాజిల్ ఉద్దీన్, ఎంపీడీవో, రామాయంపేట

### అన్ని సదుపాయాలను కల్పిస్తున్నాం



ఉపాధి పనులకు వచ్చే కూలీలకు సరిపడా కూలీని ఇస్తున్నాం. ప్రభుత్వం కూడా వెంట వెంటనే డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నది. డబ్బుల విషయంలో వారికెలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంకులో జమ చేస్తున్నాం. కూలీలు పనులు చేసే చోటే మెడికల్ కిట్లు, వాటర్ బాటిళ్లను అంద జేస్తున్నాం. కూలీలకు గిట్టుబాటు కూలి కోసం వారికి అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నాం

– దేమె శశిరేఖ, టీఏ, నిజాంపేట

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నిజాంపేట : కల్వకుంటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ సీఈవో గోపాల్‌రెడ్డి

నిజాంపేట, ఏప్రిల్ 7: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుంట పీఏసీఎస్ సీఈవో గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుంటలో స్థానిక రైతువేదిక వద్ద, రజాక్‌పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో ప్రారంభించారు. రైతులు మధవరెడ్డి, నాగరాజు, నర్సింహులు, శ్రీశైల్లం, యాదగిరి, బానోత్ రమేశ్ తదితరులు ఉన్నారు.

**టెక్మాల్‌లో..**

టేక్మాల్, ఏప్రిల్ 7 : మండల పరిధిలోని కుసంగి, కోరంపల్లి, శేరిపల్లి,మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేర కు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఇంద్రయ్య, సీఈవో వెంకటేశం, మొగుల్ రెడ్డి, అంజయ్య, సీఏలు, రైతులు పా ల్గొన్నారు.

**కొల్చారంలో..**

చిలిపిచెడ్(కొల్చారం)ఏప్రిల్ 7 : మండల కేంద్రమైన కొల్చారంతో పాటు రంగంపేట, సంగాయిపేట, రాంపూర్,ఘనపూర్, వరిగుంతం తదితర గ్రామాల్లో మండలంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సీఈవో నవీన్ ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది బీరప్ప, సిద్ధు, దుర్గేశ్, రైతులు పాల్గొన్నారు.

**చిలిపిచెడ్‌లో..**

చిలిపిచెడ్, ఏప్రిల్ 7 : మండల కేంద్రమైన చిలిపిచెడ్‌తో పాటు చిట్కుల్, చండూర్, ఫైజాబాద్, సోమక్కపేట,అజ్జమర్రి తదితర గ్రామాల్లో సోమక్కపేట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సీఈవో పోచయ్య ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**మద్దతు ధర కల్పించేందుకే..**

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 7 : రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని జంగరాయి సహకారసంఘం సీఈవో బాలకిష్టయ్య తెలిపారు. ఆదివారం జంగరాయి సహకార సంఘం ఆధ్వర్యంలో జంగరాయి, చందాపూర్,అంబాజిపేట, గవ్వలపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.



టెక్మాల్ : కుసంగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సహకార సంఘం సభ్యులు

## ఈత కోసం వెళ్లిన బాలుడు మృతి

జడదేవ్‌పూర్ ఏప్రిల్ 7 : స్నానం కోసం వెళ్లి జేసీబీగుంతలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని తీగుల్‌లో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన కుశలం, మస్తాన్ దంపతులకు ఇద్దరు కుమారులు. తీగుల్ గ్రామంలో నివాసం ఉంటూ ఇనుప సామగ్రి దుకాణంలో కూలీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. శనివారం ఇద్దరు పని నిమితం గణేశ్‌పల్లికివెళ్లగా ఇద్దరు కుమారులు మరో బాలుడుతో కలిసి బ్రాహ్మణ కుంటలో స్నానం కోసం వెళ్లారు. ఈక్రమంలో రేషన్ నాట్ (9) స్నానం చేస్తుండగా జేసీబీ గుంతలో పడి మునిగిపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబాకులు కుంటలో వెతికినా ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం కుంటలో శవం తేలడంతో స్థానికులు పోలీసుల ఆధ్వర్యంలో బయటకు వెలికితీశారు. కొడుకు మృతితో తల్లితండ్రులు కన్నీటిపర్యంతమాయ్యరు.

## భక్తులతో ఏడుపాయల జనసంద్రం





ప్రత్యేక అలంకరణలో వన దుర్గా భవానీమాత, ఆలయం ఎదుట భక్తుల సందడి

పాపన్నపేట, ఏప్రిల్ 7: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవానీమాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, తలనీలాలు, కుంకుమార్చనలు, బోనాలు సమర్పిం చి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల చైర్మన్ సతెల్లి బాలాగౌడ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, సిబ్బంది సూర్యశ్రీనివాస్, రవి వీర్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తో ట నరసింహులు, వరుణాచారి, భత్తిని రాజు, శ్రీకాంత్ ఏర్పాట్లు చేశారు. వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, పాపన్నపేట ఎస్సై నరేశ్ ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి





దైవ సందేశం చేస్తున్న ప్రేసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్యప్రార్థనల్లో, పాల్గొన్న భక్తులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 7 : మెదక్ మహాదేవాలయం (చర్చి) ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యా హ్నం వరకు జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులనుద్దేశించి చర్చి ప్రేసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య దైవ సందేశం చేశారు. పాస్టర్లు డేవిడ్, జైపా ల్, సువర్ణలు భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భక్తులు యేసయ్యకు మొక్కులు తీర్చుకొని చర్చి ఆవరణలోని చెట్లకింద వంటావార్పు చేసుకున్నారు. ప్రార్థనల్లో భక్తులతో పాటు సీఎస్ఐ కమిటీ సభ్యులు గంట సంపత్, సువణ్‌డగ్లస్, సంశాన్ సందీప్, నో బుల్‌సన్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం



పుట్టి చిన్నస్వామి (ఫైల్)

రామాయంపేట, ఏప్రిల్ 7 : వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. ఎనిమిది రోజుల కింద సెలూన్‌కు వెళ్లొస్తానని ఇంట్లో చెప్పిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన రామాయంపేటలో పట్టణంలో చోటు చేసుకుంది. మార్చి 31న ఇంట్లో నుంచి పట్టణానికి చెందిన పుట్టి చిన్నస్వామి కటింగ్‌కు వెళ్తున్నానని సాయంత్రం పూట ఇంట్లో చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి ఇంట్లో వారు వారి బంధువుల వద్ద తెలిసిన వారి వద్ద వాకబు చేశారు ఎక్కడా కూడా వ్యక్తి ఆచూకీ లభించలేదు. శనివారం రాత్రి రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆదివారం రామాయంపేట ఎస్సై రంజిత్ విలేకరులతో తెలిపారు.

**టేక్మాల్‌లో..**



బాజ గణేశ్ (ఫైల్)

టేక్మాల్, ఏప్రిల్ 7 : మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్ గ్రామానికి చెందిన బాజ గణేష్ (28) ఫొటోగ్రాఫర్. మంగళవారం రోజు ఫోటోలు తీయడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి తిరిగి రావడానికి 3 లేదా 4 రోజులు పడుతుందని చెప్పాడు. ఇటీవల రాత్రి సమయంలో ఫోన్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తుందని, చుట్టుపక్కల బంధువుల వద్ద, వెతికినా ఆచూకీ లభించపోవడంతో ఆదివాకం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

నర్సాపూర్, ఏప్రిల్ 7 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన నర్సాపూర్ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన మద్ల కుర్మయ్య (45) సుగుణ చికెన్ కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తూ, నర్సాపూర్ పట్టణంలో కొన్ని రోజులుగా జీవిస్తున్నాడు. ఆదివారం పని నిమిత్తమని బైక్‌పై వెళ్తుండగా సంగారెడ్డి మార్గంలో బోర్ వెల్ కింద పడి మృతి చెందాడు. సమాచారం మేరకు మృతదేహాన్ని మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశామని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఈ మృతికి సంబంధించిన పూర్తి వివరాలను విచారణ చేపట్టి వివరిస్తామని వెల్లడించారు.

## కుమారుడి మృతిపై తండ్రి ఫిర్యాదు

వెల్దుర్తి, ఏప్రిల్ 7 : మండలంలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామానికి చెందిన జాల నరేశ్ (18) రెండు రోజుల కింద హస్తాల్‌పూర్ గ్రామశివారులో ట్రాక్టర్‌పై నుంచి పడి మృతిచెందడంపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి తండ్రి గణేశ్ ఆదివారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. తండ్రి గణేశ్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం గ్రామానికి చెందిన చిట్యాల యాదాగౌడ్ శనివారం తెల్లవారుజామున ట్రాక్టర్‌లో గడ్డిని హైదరాబాద్‌కు తరలించడానికి వెంట తీసుకెళ్లాడు. 11 గంటల సమయంలో వెల్దుర్తి పోలీసులు గణేశ్‌కు ఫోన్ చేసి హస్తాల్‌పూర్ గ్రామ శివారులో నరేశ్ ట్రాక్టర్‌పై నుంచి పడి గాయాలయ్యాయని తెలుపగా, తాను హస్తాల్‌పూర్ వెళ్లగా అక్కడ లేకపోవడంతో తూప్రాన్ దవాఖానలో ఉన్న ట్లు తెలియగా, దవాఖానకు వెళ్లగా కొడుకు చనిపోయినట్లు తెలిపారన్నారు. ట్రాక్టర్‌ను యాదాగౌడ్ అజాగ్రత్తగా నడపడం వల్లనే ట్రాక్టర్‌పై కూర్చున నా కొడుకు నరేశ్ కింద పడి మృతిచెందాడని, యాదాగౌడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తండ్రి గణేశ్ ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 7 : ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా హవేళీఘనపూర్ మండల కేంద్రానికి చెందిన నోముల శ్రీకాంత్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెదక్ జిల్లా ఇన్‌చార్జి పుట్టి అక్షయ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు రామకిష్టయ్యతో కలిసి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన నాయకులకు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

నర్సాపూర్, ఏప్రిల్ 7 : నేడు (సోమవారం) నర్సాపూర్ పట్టణంలోని కం జర్ల శంకర్ యాదవ్ ఫంక్షన్‌హాల్‌లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఉంటుందని ఎమ్మె ల్యే సునీతా లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.